




దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 97 | మంగళవారం 8-04-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..


## స్టాక్ మార్కెట్ పెట్టుబడులు అనుకూలం కావు

**మార్కెట్ల కుదేలుపై రాహుల్ వ్యాఖ్యలు**



**పాట్నా,ఏప్రిల్ 7:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలను ప్రకటించిన తర్వాత స్టాక్ మార్కెట్ల పతనంపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. స్టాక్ మార్కెట్లో అపరిమిత డబ్బు సంపాదిస్తున్నప్పటికీ, అందరికీ దాని ప్రయోజనం లభించదని ఆయన పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు స్టాక్ మార్కెట్‌లో పతనానికి దారితీశారు. ఇక్కడి ప్రజలలో ఒక శాతం కంటే తక్కువ మంది స్టాక్ మార్కెట్లో తమ డబ్బును పెట్టుబడి పెట్టారు. అంటే స్టాక్ మార్కెట్ మీకు అనువైన స్థలం కాదు. దానిలో అపరిమిత డబ్బు సంపాదిస్తారు. కానీ మీరు దాని ప్రయోజనం పొందలేరుఏప్రిల్ 2న, అధ్యక్షుడు ట్రంప్ స్నేహపూర్వక దేశాలు సహా అమెరికాకు వచ్చే దాదాపు అన్ని దిగుమతులపై రెసిప్రోకల్ టారిఫ్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో మన వస్తువులపై 26 శాతం పన్ను కూడా ఉంది. ఈ చర్య ఇవాళ సోమవారం ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తున షేర్ల అమ్మకాలకు దారితీసింది. భారతదేశ బెంచ్‌మార్క్ సెన్సెక్స్ సూచీ ఇంట్రాడే ట్రేడ్‌లో దాదాపు 4,000 పాయింట్లు- పడిపోయింది.

# ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం..

## కంచె గచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిటిషన్

**హెచ్‌సియూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ**

**పోలీసులను ఆదేశించిన డిప్యూటి సింఎం భట్టి**

**టీచర్స్ అసోసియేష్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో మంత్రుల భేటీ**



**తొలి సమయం, హైదరాబాద్,ఏప్రిల్ 7:** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కృత్రిమమేధ సాయంతో నకిలీ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు. మొత్తం 400 ఎకరాలకు సంబంధించిన నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్ తయారు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. భూమిని చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారని పిటిషన్‌లో పేర్కొంది. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది. పిటిషన్‌పై ఏప్రిల్ 24న వాదనలు వింటామని హైకోర్టు వెల్లడించింది. ఇదిలావుంటే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పోలీసులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో హెచ్‌సీయూ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో, సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటితో చర్చించిన అనంతరం భట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయాల్సిందిగా న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. కొన్ని రోజులుగా కంచ గచ్చిబౌలి భూ వివాదంపై విమర్శలు చెలరేగుతున్న తరుణంలో తెలంగాణ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. మంత్రుల కమిటీతో ఉపాధ్యాయ సంఘం, పౌర సమాజ ప్రతినిధులు భేటీ అయ్యారు. మంత్రుల కమిటీలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, మీనాక్షి నటరాజన్ , వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. క్యాంపస్‌లో పోలీసుల ఉపసంహరణ, నిషేధాజ్ఞల తొలగింపు చేయాలని ఈ సందర్భంగా ప్రతినిధుల సంఘం డిమాండ్ చేశారు. నిరసనలకు సంబంధించి పెట్టిన కేసులు ఉపసంహరించాలని, కస్టడీలో ఉన్న విద్యార్థులను విడుదల చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి.

## గ్యాస్ ధర సిలిండర్‌కు రూ.50 పెంపు...

**పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకాలు అదనం**



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 7:** పెట్రోల ధరలతో పాటు, గ్యాస్ ధరలు భగ్గుమన్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసాక మరోమారు కేంద్రం వాతలు పెట్టింది. ధరలతో మరోమారు సామాన్యులపై తీవ్ర ప్రభావం పడనుంది. ఇప్పటికే పెరిగిన ధరలతో కుదేలవుతున్న సగటు జీవిపై ధరలమోత పడనుంది. వంట గ్యాస్‌పై ఒక్కో సిలండర్‌పై రూ.50 పెంచింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరీ సోమవారం న్యూఢిల్లీలో వెల్లడించారు. ఈ పెంపు ధర ఉజ్వల్ యోజన పథకం ద్వారా సిలండర్ పొందుతున్న లబ్దిదారులకు సైతం వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీంతో 14.2 కేజీ ఎల్పీజీ సిలండర్ ధర ప్రస్తుతం రూ. 803 ఉంటే.. ఇకపై దీని ధర రూ. 853 అవుతుందని తెలిపారు. అలాగే ఉజ్వల్ యోజన పథకం కింద అందుకొంటున్న సిలండర్ ధర రూ. 503 నుంచి రూ. 553కు పెరిగిందని వివరించారు. ఇక ప్రతి 15 రోజులకు లేదా ఒక నెలకు.. ఈ ధరలపై సమీక్షిస్తామన్నారు. 2024, ఆగస్ట్ నుంచి ఇప్పటి వరకు 14.2 కిలోల సిలిండర్ ధరలు పెంచలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇక పెట్రోల్, డీజిల్ ధరలను సైతం కేంద్రం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. లీటర్‌కు ఏకంగా రూ. 2 మేర పెంచింది. ఈ ధరలు సోమవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. అయితే పెరిగిన ఈ పెట్రోల్, డీజిల్ ధరలు.. వాహనదారులపై పడవని కేంద్రం స్పష్టంగా పేర్కొంది. ఆ యా ధరలు ఆయిల్ కంపెనీలపై పడుతోందని వివరించింది. కేంద్రం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ జ్ సుంకాన్ని ఒక్కొక్కటి రూ. 2 చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిర్ణయం భారతదేశంలోని ప్రధాన చమురు మార్కెటింగ్ కంపెనీల షేర్ ధరలలో గణనీయమైన తగ్గుదలకు దారితీసింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ,హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ , దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల రిటైల్ మార్కెటింగ్, పంపిణీకి ప్రధాన భూమిక వహిస్తాయి. ఈ ప్రకటన తర్వాత, ఆయా ఆయిల్ కంపెనీల స్టాక్ ధరలు భారీగా తగ్గాయి.

## సింగపూర్‌తో కలసి పనిచేస్తాం

**ఫ్యూచర్ సిటీ, స్కిల్ వర్సిటీల ఏర్పాటు**

**సింగపూర్ ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్,ఏప్రిల్7:** ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియన్ స్కిల్ యూనివర్సిటీల ఏర్పాటు లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఐటి పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధార్ బాబు అన్నారు. ఇందుకోసం శరవేగంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈక్రమంలో తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజనీర్లను తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కాన్సులేట్ జనరల్ ఆఫ్ సింగపూర్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధుల బృందం సోమవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసింది. 'ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వారికి వివరించారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామని అన్నారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఇతర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నెలకొల్పుతున్న ఫ్యూచర్ సిటీ, యంగ్ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ గురించి వివరించారు. ఫ్యూచర్ సిటీలో భాగస్వామ్యమయ్యేందుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొచ్చాయని అన్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ హబ్‌గా హైదరాబాద్ మారుతుంది. ఏడాది వ్యవధిలోనే ఐటీ-, హాస్పిటాలిటీ-, ఇతర రంగాలకు చెందిన 70 జీసీసీలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం అని ఈ సందర్భంగా వారికి వివరించారు.

## అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు

**నేడు ఇందిరాపార్క్ వద్ద కవిత దీక్ష**



**హైదరాబాద్,ఏప్రిల్ 7:** అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఈ మేరకు మంగళవారం నాడు ఇందిరాపార్క్ వద్ద దీక్ష చేపట్టనున్నారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించనున్న ఈ దీక్ష ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో ఇందిరా పార్క్ వద్ద ఏర్పాట్లను సోమవారం నాడు తెలంగాణ జాగృతి నాయకులు నవీన్ ఆచారి, యూపీఎఫ్ కో కన్వీనర్ బొల్ల శివ శంకర్ పరిశీలించారు. బీసీల ఆత్మ బంధువు అయిన మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు- చేయాలని డిమాండ్ చేస్తూ చాలాకాలం నుంచి ఎమ్మెల్సీ కవిత పోరాటం చేస్తున్న విషయం విదితమే. పలు సార్లు ధర్నాలు, దీక్షలు నిర్వహించడమే కాకుండా విగ్రహ ఏర్పాటు- ఆవశ్యకతపై పలు జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను రెండు సార్లు కలిసి వినతి పత్రాలు కూడా అందించారు. అయినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేకపోవడంతో పోరాటాన్ని ఉధృతం చేశారు. విగ్రహ ఏర్పాటు-పై ఈ నెల 11న పూలే జయంతిలోగా స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా, ఇందిరా పార్కు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం బొల్ల శివ శంకర్ విలేకరులతో మాట్లాడుతూ.. బీసీల విషయంలో ప్రభుత్వం చిన్న చూపు తగదని సూచించారు. బీసీల ఆరాధ్య దైవమైన పూలే విగ్రహాన్ని చట్టసభల ఆవరణలో ఏర్పాటు- చేసి గౌరవించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ ను ప్రభుత్వం విస్మరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నాయకత్వంలో పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. బీసీల అంశాలు, సమస్యలపై అనేక జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించామని, వివిధ రూపాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని వివరించారు. బీసీలను మోసం చేస్తూ సహించేదే లేదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవిత దీక్షకు వేలాది మంది ప్రజలు, బీసీలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## మార్కెట్లో మండే మంటలు

**భారీగా నష్టపోయిన సూచీలు**

**సెన్సెక్స్ 3వేలు...నిఫ్టీ వేయికి పైగా పాయింట్ల పతనం**

**ముంబై,ఏప్రిల్7:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం భారీ నష్టాల్లో ముగిశాయి. మండే మంటలతో భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. ఉదయం మిశ్రమంగా మొదలయిన సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ప్రారంభం కాగా, బ్యాంక్ నిఫ్టీ, బ్యాంకెక్స్, ఫిన్ నిఫ్టీ స్వల్ప లాభాలతో మొదలయ్యాయి. అయితే అమ్మకాల ఒత్తిడి నేపథ్యంలో నిమిషాల వ్యవధిలో మార్కెట్లు పతనం ప్రారంభమైంది. అదే కొనసాగి చివరికి భారీ స్థాయిలో ఇండెక్సులు కింద పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లన్నీ నష్టాలు నమోదు చేయగా మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు.

మార్కెట్లు- ముగిసే వారాంతానికి సెన్సెక్స్ 930.67 పాయింట్లు-, నిఫ్టీ భారీగా 345.65 పాయింట్లు-, బ్యాంక్ నిఫ్టీ స్వల్పంగా 94.65 పాయింట్లు కోల్పోయాయి. అటు ఆసియా మార్కెట్లు కూడా నష్టాల్లో ముగిశాయి. జపాన్ నిక్కీ భారీగా 2.67 శాతం నష్టంతో ముగియగా, హాంకాంగ్ హాంగె సెంగ్ 1.55 శాతం నష్టంతో ముగిశాయి. ఈ క్రమంలోనే భారత స్టాక్ మార్కెట్లు సోమవారం భారీగా పతనమయ్యాయి. రికార్డు స్థాయిలో సెన్సెక్స్ 3వేల పాయింట్లు- పతనం కాగా.. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా పతనమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలతో పాటు అమెరికా స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయిలో పతనమయ్యాయి. మరో వైపు ఆసియా మార్కెట్లు సైతం భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. హాంకాంగ్, చైనా మార్కెట్లు- దాదాపు 10శాతం పతనమ్యాయి. ఈ భయాలు దేశీయ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపాయి. ఈ క్రమంలోనే సోమవారం ప్రారంభంలోనే సెన్సెక్స్ 3వేల పాయింట్లుకుపైగా పతనమైంది. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా తగ్గింది.ఏప్రిల్ 4న బీఎస్ఈలో జాబితా అయిన అన్ని షేర్ల మొత్తం మార్కెట్ క్యాప్ రూ.4,03,34,886.46 కోట్లు- ఉండగా.. నేడు మార్కెట్లు ప్రారంభమైన కొద్దిసేపటికి రూ.3,83,95,173.56 కోట్లకు తగ్గింది. ప్రారంభంలోనే పెట్టుబడిదారుల మూలధనం రూ.19,39,712.9 కోట్ల సంపద ఆవిరైంది. సెన్సెక్స్‌లో భారతి ఎయిర్టెల్ మాత్రమే గ్రీన్ జోన్‌లో ఉంది. కానీ, కేవలం ఒకశాతం కంటే తక్కువగానే పెరిగింది. మరో వైపు ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ భారీ నష్టాలను చవిచూశాయి. బీఎస్ఈలో 2289 షేర్లు ట్రేడవుతున్నాయి. ఇందులో 1,029 స్టాక్‌లు బలంగా కనిపిస్తున్నా.. 1,101 నష్టాల్లో కొనసాగుతున్నాయి. 24 షేర్లు ఒక సంవత్సరం గరిష్ట స్థాయికి, 23 షేర్లు ఒక సంవత్సరం కనిష్ఠానికి చేరాయి.

## కంచ గచ్చిబౌలి భూ వివాదంపై 24కు విచారణ వాయిదా

**హైదరాబాద్, ఏప్రిల్7:**

హెచ్‌సీయూ భూ వివాదంపై సోమవారం హైకోర్టులో ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని డివిజన్ బెంచ్ పేర్కొంది. ఈ కేసులో కౌంటర్, రిపోర్ట్ ఈనెల 24లోగా సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. హెచ్‌సీయూ భూముల వివాదంపై సుప్రీం కోర్టు, హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఈ క్రమంలో హైకోర్టులో హెచ్‌సీయూ భూములపై విచారణ జరుగగా.. పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీం కోర్టులో కేసు విచారణ దశలో ఉన్నందున ఈనెల 24కు వాయిదా వేస్తూ తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. 24 లోపు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించారు. అలాగే స్టేటస్ రిపోర్టు ఫైల్ చేసేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తరపున న్యాయవాది తన వాదనలు వినిపించారు. దీంతో ఫేక్ వీడియో, ఫారెస్ట్ తగులబెట్టిన వీడియోలపై ఇప్పటికే గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు.

వాటికి సంబంధించి ఇన్వెస్టిగేషన్ రిపోర్టుపై పోలీసులే కౌంటర్ దాఖలు చేస్తారని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టు తెలిపడంతో తదుపరి విచారణ 24కు వాయిదా వేసింది హైకోర్టు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములపై ఏఐని ఉపయోగించి కొన్ని సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేయడంపై గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేశారు. అందులో భాగంగా బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ఏఐ ఉపయోగించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు అందజేశారు. ఈనెల 9,10, 11న గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 7**

హనుమకొండ హనుమకొండ జిల్లా పరిధిలోని ఆయా మండలాలలో ఎంపిక చేసిన గ్రామాలలో ప్రారంభమైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, 2బీహెచ్ కే ఇళ్ల పురోగతి పై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా లో ని ఆయా మండలాల్లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం ఎంత వరకు వచ్చాయి, బేస్మెంట్ దశకు ఎన్ని వచ్చాయి, ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా, తదితర వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కావాల్సిన ఇసుక కూపన్లు అధికారులు అందజేయాలని అన్నారు. నిర్మాణం లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను వారంలో మూడు రోజులు అధికారులు పర్యవేక్షించాలన్నారు. బేస్మెంట్ వరకు వచ్చిన వాటికి బిల్లుల చెల్లింపునకు పంపాలని అన్నారు. అదేవిధంగా లబ్ధిదారులుగా ఉన్న పురుషుల కుటుంబాలకు చెందిన వాటిలో రేషన్ కార్డులో ఉన్న మహిళ పేరును ఖరారు చేస్తూ జాబితా ను సమర్పించాలని అన్నారు. అదేవిధంగా యూడిఐడి కార్డులు, చేయూత పెన్షన్లపై అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా హౌసింగ్ అధికారి రవీందర్, అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాస రావు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాలలో వార్షికోత్సవం



**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 7**

దంతాలపల్లి మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డోర్నకల్ శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ హాజరైనారు. పిల్లలు తమ తమ అభిరుచుల మేరకు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఏకాగ్రతతో చదువుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఎంసి వైస్ చైర్మన్ దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ ప్రభుత్వ అధికారులు తాసిల్దార్ ఎంపీడీవో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన జడ్జి

# దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి

**తొలిసమయం, ఇల్లందు, ఏప్రిల్, 07:**



సోమవారం: స్థానిక ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు కక్షిదారుల యొక్క దాహార్తి తీర్చడం కోసం ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దూర ప్రాంతం నుంచి కోర్టు వచ్చే కక్షిదారులు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ముఖ్యంగా వయోవృద్ధులు, పిల్లలు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. ముమ్ముందు ఎండ తీవ్రత ఎక్కువ పెరిగే అవకాశాలు ఉన్నందున కక్షి దారులు మంచినీటి కోసం ఈ చలివేంద్ర సౌకర్యాన్ని ఉపయోగించుకోవాల్సిందిగావారు తెలిపినారు. ఈ కార్యక్రమంలో జడ్జి గారితో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంపల్లి ఉమామహేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, , సంయుక్త కార్యదర్శి సిహెచ్ నవీన్, సీనియర్ న్యాయవాదులు, పెద్దూరి వెంకట నరసయ్య, దంతాల ఆనంద్, కొండ నారాయణ , కలవల సుధాకర్ , టి. మహేశ్వరరావు, పి. జయ ప్రకాష్ , బి.రవికుమార్, పి.ధనంజయరావు, కోర్టు సిబ్బంది,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు కుట్టుమిషన్ల సర్టిఫికెట్లు అందజేత

**డోర్నకల్ శాసనసభ్యుడు రామచంద్రనాయక్**

**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 7**



దంతాలపల్లి మండలం బేరి శెట్టి గూడెం గ్రామంలో మహిళలకు కుట్టు మిషన్ సర్టిఫికెట్లను, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను డోర్నకల్ శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ , ప్రభుత్వ అధికారులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

**దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్**



**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 7**

దంతాలపల్లి మండలం కుమ్మరి కుంట్ల గ్రామంలో ఏఐసీసీ మరియు తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ గారి ఆదేశానుసారం ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ గారి సలహా సూచనలు మేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని కుమ్మరికుంట్ల గ్రామంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ తొర్రూర్ దంతాలపల్లి అధ్యక్షులు గుగులోత్ భట్టు నాయక్. జిల్లా నాయకులు. గురుపాల్ రెడ్డి. లింగారెడ్డి. రాంరెడ్డి. కొత్త కొమురెల్లి. పొన్నెటీ బాలాజీ. జిల్లా యూత్ కార్యదర్శి సురేష్. నియోజకవర్గ ఉపాధ్యక్షులు హరికృష్ణ.మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్.మండల నాయకులు.తండా రాములు. రమేష్ రెడ్డి.నవీన్ రెడ్డి. ఎస్.కె జానీపాషా. కొమటి మురళి.మోహన్.వెలిశాల శంకర్.గ్రామ పార్టీల అధ్యక్షులు. ఏరుకోండ యాకన్న.ఆంజి. ఎల్లు శ్రీనివాస్ రెడ్డి. గుండగాని సైదులు. బుచ్చయ్య.కోడి స్వామి..రమేష్. మురికి అనిల్ కారుపోతుల అనిల్.ప్రసన్న.సోమన్న. ఉప్పలయ్య. గురుమూర్తి. సంపత్. యువరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పండితాపురం పశువుల సంతలో సౌకర్యాలు కల్పించాలని వినతి

**తొలిసమయం, ఇల్లందు, ఏప్రిల్ 07**



ఎంపీడీవో కు వినతిపత్రం సమర్పిస్తున్న పండితాపురం గ్రామస్తులు తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్దదైన సంతగా పేరుపొందిన కామేపల్లి మండలం పండితాపురం శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత ఈ సంవత్సరం రెండు కోట్ల 42 లక్షల 30 వేల రూపాయలకు వేలం నిర్వహించబడింది. ఇంత పెద్ద ఎత్తున సంతకు నిధులు తద్వారా గ్రామపంచాయతీకి ఆదాయం ఉన్నప్పటికీ సంతలో కనీస సౌకర్యాలు లేకపోవడం గమనార్హం.ఈ విషయంపై పండితాపురం గ్రామస్తులు సోమవారం నాడు కామేపల్లిఎంపీడీవో కు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. సంతకు మంగళవారం రాత్రి పూట పశువులను రైతులు బేరగాళ్లు తీసుకొని రావడం వల్ల విద్యుత్ సౌకర్యం సరిగా లేకపోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నారని, నీరు సౌకర్యం సరిగా లేకపోవడం వలన, ఎప్పుడో ఉన్న పాత నల్లాల నుండి నీరు రాకపోవడం, ఎప్పుడో వేసిన బోరు తప్ప మళ్ళీ కొత్తగా పెరుగుతున్న జనాభాకు నీటి సౌకర్యం అందకపోవడం వలన పశువులు జీవాలు ప్రజలు అవస్థలు పడుతున్నారు. వేసవికాలంలో ఇంకా చాలా దారుణమైన పరిస్థితి ఉందని వివరించినట్లు తెలిపారు ఇంకా రెండు బోర్లు వేసి నల్లాలు, హౌస్ లు కట్టించాలని, అంతేకాకుండా సంతలో తరచుగా జేబు దొంగతనాలు, మరియు పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను దొంగలించడం జరుగుతూ ఉంది. రోడ్లపై దుకాణాలు పెట్టడం వలన ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగి ప్రమాదాలు జరుగుచున్నవని, పోలీస్ వారి మరియు గ్రామపంచాయతీ సిబ్బంది సహకారం ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా ఇచ్చిన వినతి పత్రంపై ఎంపీడీవో స్పందించి సత్వరమే పశువుల సంతలోని సౌకర్యాలను మెరుగుపరచగలమని, సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని తెలిపినట్లుగా గ్రామస్తులు వివరించారు. ఈ కార్యక్రమంలో శీలం పుల్లయ్య గుగులోత్ రవి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెళ్లి రోజు వేడుకలు

**తొలిసమయం, కొత్తగూడ ఏప్రిల్ 07**



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన సెక్రటరీ కుంజ సూర్య, కుసుమాంజలి దంపతుల పెళ్ళి రోజు వేడుకలను శ్రీ గంజేడు ముసలమ్మ తల్లి ఆలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు.తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క గారి కుమారుడు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన సెక్రెటరీ కుంజ సూర్య మరియు కుసుమాంజలి దంపతుల పెళ్లిరోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు బోయనేని ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా గుంజేడు ముసలమ్మ ఆలయంలో కుంజ సూర్య కుసుమాంజలి దంపతుల పేరున ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో తేజవత్ దష్య నాయక్, యాదగిరి కిరణ్. సేవాలాల్ మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత కోసం క్రీడా సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలనే దృష్టితో



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 7**

హనుమకొండ 7వ డివిజన్‌లోని కంచరకుంట ప్రాంతంలో యువతలో మానసిక ఉల్లాసం మరియు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తోట పవన్ ప్రత్యేకంగా ముందు కొచ్చారు. ఈ క్రమంలో మీచబ్ డిజైన్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ **(Mechab Design Solutions Pvt. Ltd)** వారి సహకారంతో క్యారమ్ బోర్డ్‌లు అందించి, యువతకు వినోదంతో పాటు మనోబలాన్ని పెంచే ఒక మంచి అవకాశాన్ని కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో సాంఘికత పెరిగేలా, సమయాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించటం జరిగింది.ఈ సందర్భంగా తోట పవన్ మాట్లాడుతూ – "ఇలాంటి చిన్న క్రీడా పరికరాలు కూడా యువతలోని ప్రతిభను వెలికి తీయడంలో, స్నేహభావాన్ని పెంపొందించడంలో ఎంతో మేలు చేస్తాయి. **Mechab Design Solutions Pvt. Ltd** వారి సహకారం అభినం దనీయం" అన్నారు.దఈ కార్యక్రమంలో స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సంతోషం వ్యక్తం చేసింది. ఇది కేవలం ఒక ఆరంభం మాత్రమే అని, భవిష్యత్తులో మరిన్ని సదుపాయాలను అందించేందుకు తనవంతు కృషి చేస్తానని తోట పవన్ హామీ ఇచ్చారు.

# ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో న్యాయ సేవల శిబిరం

**తొలిసమయం. ఇల్లందు ఏప్రిల్ 07**




డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదేశాల మేరకు పారా లీగల్ వాలంటీర్ సతీష్ ఖండేల్వాల్ నిర్వహణలో ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో "ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని" పురస్కరించుకొని ఉచిత ఆరోగ్య న్యాయ సహాయ సిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పి ఎల్ వి సతీష్ ఖండేల్వాల్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు చేవిస్తే ఆరోగ్యం ప్రమాదాలకు గురవుతుందని ప్రజా ఆరోగ్యం పట్ల అందుబాటులో ఉన్న ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య మిత్ర, ఎన్ సి డి నాన్ కమ్యూనికేబుల్ డిసీస్ 60 సంవత్సరాలు దాటిన ప్రతి వ్యక్తికి ఉచిత ఆరోగ్య సేవా పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పథకాలలో అన్యాయం జరిగినట్లు భావిస్తే జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీకు ఆశ్రమించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు అన్నారు హాజరైన వారికి చట్టాలు ప్రభుత్వ పథకాలపై అవగాహన కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాహుల్ జూనియర్ అసిస్టెంట్, వెంకట్ డాటా ఎంట్రీ ఆపరేటర్, ఆర్మీల సీనియర్ స్టాఫ్ నర్స్, సెక్యూరిటీ గార్డ్ శ్రీను హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రోగులను పరామర్శించి హాస్పటల్ సేవలు ఎలా ఉంది అడగగా బాగుందని వారు తెలిపారు.

# అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలు

**రాళ్ల వర్షంతో బెంబేలెత్తిన ప్రజలు**

**తొలి సమయం నెల్లికుదురు ఏప్రిల్ 7**



నెల్లికుదురు మండలం రాజుల కొత్తపల్లి గ్రామంలో ఈరోజు రాళ్ల వర్షం కురిసింది రాళ్ల వర్షానికి వరి పంటలు చాలా ఎకరాలలో దెబ్బ తిన్నది పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షం కారణంగా వరి పంటలు దెబ్బతిన్నాయి రైతులు పేర్కొన్నారు తక్షణమే అధికార యంత్రాంగం పరిశీలించి రైతులకు అండగా నిలవాలని ప్రజలు కోరుతున్నారు ఇట్టి రాళ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలను తక్షణమే నమోదు చేసి తక్షణ విపత్తు కింద నివేదిక సమర్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఐటీసీ భద్రాచలం ఆధ్వర్యంలో పులిహోర, బట్టర్ మిల్క్, వాటర్ ప్యాకెట్లు వితరణ

**తొలిసమయం, బూర్గంపహాడ్ ఏప్రిల్ 07 :**




శ్రీరామ నవమి, శ్రీరాముడి పట్టాభిషేకం పర్వదినాల సందర్భంగా మహిళా సమితి సభ్యులచే భద్రాచలంకు వచ్చిన భక్తులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలుపుతూ ఆ శ్రీరాముని ఆశీస్సులు అందరికీ కలిగి ఉండాలని, భక్తులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ భక్తుల దాహార్తి తీర్చడం కోసం సుమారు 15వేల మంది భక్తులకు బట్టల మిల్క్ ప్యాకెట్లు, పులిహోర, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం చేపట్టడం తమకు ఎంతో సంతోషంగా ఉందని, ఇదేవిధంగా ఆ రాముడి ఆశీస్సులతో భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ యాజమాన్యం, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలి

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం - వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 7**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలోని కొత్తూర్ బ్రిడ్జి వద్ద చాపల మార్కెట్ వద్ద సుమారు 25 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ మున్సిపల్ కమీషనర్ తానాజీ స్థానిక కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ తో కలిసి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. దశల వారిగా అన్ని డివిజన్ల లో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సంహరించాలని కోరారు.కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరం చేసే విధంగా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచామని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను,డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందాన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్నారు.అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధి సంక్షేమం అని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి, కోడెపాక గణేష్, సురేష్ బాబు, ముప్పిడి శ్రవణ్, రాజేశ్వరి, అనిత, గుత్తికొండ సురేందర్, శ్రీకాంత్, స్వప్న, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవే లయన్స్ క్లబ్ లక్ష్యం

## లయన్స్ క్లబ్ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 7**

సమాజ సేవ, నాయకత్వం, సంక్షేమ కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ అంకితమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. పెద్దవంగర మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న లయన్స్ క్లబ్ కమ్యూనిటీ భవన భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరైన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య లయన్స్ క్లబ్ భవన నిర్మాణానికి భూమి పూజా చేసి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... సామాజిక సేవే లయన్స్ క్లబ్ లక్ష్యం అన్నారు. లయన్స్ క్లబ్ వారి సేవలు నిస్వార్థమైనవని పేర్కొన్నారు. 1996 నుండి లయన్ క్లబ్ పైన తనకు అవగహన ఉందని ఎంపీ తెలిపారు. లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలకు విస్తృత చేయాలనే సదుద్దేశంతో పెద్ద వంగరలో భూమి పూజ చేసుకోవడం హర్షినియమన్నారు. లయన్స్ క్లబ్ కొరకు వరంగల్ లేదా తొర్రూర్ కి వెళ్ళడం సాధ్యం కాని వారికి ఇప్పుడు పెద్ద వంగరలోనే లైయన్స్ క్లబ్ అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు లయన్స్ క్లబ్ ఎల్లవేళలా కృషి చేస్తుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సూచించారు. ఉచిత కంటి పరీక్షలతో పాటు ప్రయాణ ఖర్చులు అందించడం హర్షనీయం అన్నారు. ప్రస్తుత కాలంలో విద్య, వైద్యం ఎంతో ఖర్చుతో కూడుకున్నదని ఎంపీ పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా తన వంతు సహకారం అందిస్తానని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు. తన ఎంపీ నిధుల నుండి లైన్స్ క్లబ్ అభివృద్ధికి 5 లక్షల రూపాయలు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని భవిష్యత్‌లో మరింతగా సేవలు విస్తృతం చేయాలని ఎంపీ అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వెంకట్ రెడ్డి, పూర్వపు జిల్లా గవర్నర్ లు రాజేందర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, జోన్ చైర్మన్ శ్రీదేవి, లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఎదునూరి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి రేణుక, మాజీ కార్పొరేటర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఐజేయూతోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం

## టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు రాజిరెడ్డి,సుధాకర్



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 7**

పరకాల : ఐజేయూ అనుబంధ టియుడబ్ల్యూజే తోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం సాధ్యమని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా పరకాలలోని జూనియర్ కళాశాల గ్రౌండ్ లో గల ఉద్యోగుల విశ్రాంతి భవనంలో టీయూడబ్ల్యూజే హనుమకొండ జిల్లా యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గడ్డం రాజిరెడ్డి,తోట సుధాకర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ముందుండి పోరాటం సాగిస్తున్న సంఘం టియుడబ్ల్యూజే (ఐజేయూ) మాత్రమే నని అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు సాధించి పెట్టిన ఘనత ఈ సంఘానికే ఉందన్నారు. రానున్న రోజుల్లో వరంగల్ నగరంతో సహా మండల కేంద్రాలలో జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు,ఇండ్లు సాధించేందుకు పోరాడుతామన్నారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకునేందుకు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ సమస్యల సాధనకై జర్నలిస్టులకు అండగా టీయూడబ్ల్యూజే నిలుస్తుందని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డుల జారీ, ఇతర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి అమలుపరిచేలా కృషి చేస్తామని చెప్పారు.ఆరు దశాబ్దాల చరిత్ర ఉన్న యూనియన్ పై జర్నలిస్టులకు ఎంతో విశ్వాసం ఉందని, ప్రతి జర్నలిస్టు ఐజేయూ లో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం, జిల్లా సహాయ కార్యదర్శి గన్ను సంతోష్, కార్యవర్గ సభ్యులు గడ్డం బాలరాజు,అల్లె రామారావు,ముదిగిరి ఓదెలు, తాళ్ల రవి, నాయకులు బొజ్జం శ్రీనివాస్ రెడ్డి,భాస్కర్, పాషా, తదితరులు పాల్గొన్నారు.

# సీకేఎం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్‌కి వినతి పత్రం



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 7**

సీకేయం కళాశాలలో ఇటీవల ఓడి మీద వచ్చిన టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ గురించి సీకేఎం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కి ఒక వినతి పత్రం ఇవ్వడం జరిగింది కనీసం 200 మంది విద్యార్థులు కూడా లేని సీకేఎం కళాశాలలో ఓడి రెన్యువల్ కు స్వయంగా కళాశాల తరపున అఫీషియల్ లెటర్ ను పేర్లతో సహా గవర్నమెంట్ కు పంపడం ఎంతవరకు కరెక్ట్ అని కళాశాల పూర్వ విద్యార్థులు ఇన్చార్జి ప్రిన్సిపల్ ని కళాశాల యాజమాన్యాన్ని లెటర్ రూపకంగా అడిగినారు వెంటనే అదే కాలేజీ యాజమాన్యం వీరి ఓఢీ లను రద్దు చేయమని గవర్నమెంట్ కి అఫీషియల్ లెటర్ ని పంపించాలని పూర్వ విద్యార్థులు డిమాండ్ చేశారు లేనియెడల విద్యార్థి సంఘాలను ఆశ్రయించి ఈ విషయాన్ని మీడియా దృష్టికి మరియు జిల్లా కలెక్టర్ దృష్టికి అలాగే హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి వీరి అక్రమ ఓడీలను రానున్న రోజుల్లో రద్దు చేపించి తగిన బుద్ధి చెప్తామని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన మాస్కుల శివ వినోద్ చరణ్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# 21,37,41వ డివిజన్‌లో బీఆర్ఎస్ సమావేశం



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 7**

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, రాబోయే రజతోత్సవ మహాసభలను పురస్కరించుకొని వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని 21,37,41వ డివిజన్‌లో ఒక విశిష్టమైన సన్నాహక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జూపాక అనిల్, సంగారబోయిన విజయ్, తుమ్మలపల్లి రమేష్ అధ్యక్షతన నిర్వహించబడిన సమావేశంలో, ముఖ్య అతిథిగా వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపనేని నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ గత 25 ఏళ్లుగా తెలంగాణ ప్రజల ఆశయాలకు అంకితమై పనిచేస్తోందని, పార్టీ సాధించిన విజయాలు ప్రతి కార్యకర్త గర్వపడేలా ఉన్నాయని అన్నారు. రాబోయే రజతోత్సవ మహాసభ ప్రతిఒక్క కార్యకర్తకు పండుగలా మారాలని, ఎల్కతుర్తిలో జరిగే ఈ సభను అద్భుతంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వేసవి ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని, సభకు హాజరయ్యే ప్రతి కార్యకర్త కోసం మజ్జిగ ప్యాకెట్లు, తాగునీరు, భోజన సదుపాయాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి సభలో పాల్గొని పార్టీ ఐక్యతను చాటాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి,మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాలు, యువజన నాయకులు, తదితర ప్రముఖులు పాల్గొన్నారు. 21,37,41వ డివిజన్ నుండి పెద్ద ఎత్తున గులాబీ కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజావాణి వినతుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 7**


హనుమకొండ వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన వినతులను వెంటనే పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వినతులతో వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు అందించిన వినతులను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే చర్యలు తీసుకునే విధంగా కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను విన్నవిస్తూ 106 వినతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, జిల్లా అధికారులతో పాటు పలువురు తహసీల్దార్లు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ అధికారుల

# మొబైల్ నెంబర్స్ మార్చబడ్డాయి

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 7**

వ్యవసాయ శాఖ క్షేత్ర స్థాయి అధికారుల మొబైల్ నంబర్స్ మార్పు చేయ బడింది.కావున రైతులకు ఏ సమస్య వచ్చిన సమస్యల పరిష్కారానికి అవసరం ఉంటుంది. క్షేత్ర స్థాయి వ్యవసాయ శాఖ అధికారుల మొబైల్ నంబర్స్ ఉన్నాయి రైతులు సంప్రదించగలరు.



| | TS | Designation | Head Quarters | Airtel No.Alloted |
|---|---|---|---|---|
| 3 | AL | DAO, Warangal | O/o DAO Warangal | 8977756214 |
| 5 | AL | Admn. Officer O/o DAO, Warangal | O/o DAO Warangal | 8977756238 |
| 6 | AL | ADA ® Narsampet | Narsampet | 8977756239 |
| 7 | AL | ADA ® Wardhannapet | Wardhannapet | 8977756275 |
| 8 | AL | AO (Tech) O/o ADA ® Narsampet | Narsampet | 8977756240 |
| 9 | AL | AO (Tech) O/o ADA ® Wardhannappet | Wardhannapet | 8977756276 |
| 10 | AL | AO (Tech)-1 Warangal | O/o DAO Warangal | 8977756216 |
| 11 | AL | MAO, Narampet | Narsampet | 8977756241 |
| 12 | AL | MAO, Chennaraopet | Chenaraopet | 8977756242 |
| 13 | AL | MAO, Duggondi | Duggondi | 8977756243 |
| 14 | AL | MAO, Khanapur | Khanapur | 8977756244 |
| 15 | AL | MAO, Nallabelly | Nallabelly | 8977756273 |
| 16 | AL | MAO, Nekkonda | Nekkonda | 8977756274 |
| 17 | AL | AO (Tech)-2 Warangal | O/o DAO Warangal | 8977756236 |
| 18 | AL | AO (Tech)-3 Warangal | O/o DAO Warangal | 8977756237 |
| 19 | AL | MAO, Wardhannapet | Wardhannapet | 8977756277 |
| 20 | AL | MAO, Geesugonda | Geesugonda | 8977756278 |
| 21 | AL | MAO, Parvathagiri | Parvathagiri | 8977756279 |
| 22 | AL | MAO, Rayaparthy | Rayaparthy | 8977756280 |
| 23 | AL | MAO, Sangem | Sangem | 8977756334 |
| 24 | AL | MAO, Warangal | Warangal | 8977756335 |

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా

# పోషణ పక్షం గోడ పత్రికల ఆవిష్కరణ

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 7**




హనుమకొండ: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం గోడపత్రికలను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పోషణ పక్షం కార్యక్రమాలను ప్రతిపాదిత నేపధ్యాలను దృష్టిలో ఉంచుకొని అవగాహన కార్యక్రమాలను అన్ని స్థాయిలో నిర్వహించుకోవాలని అధికారులను సూచించారు. పోషణ్ అభియాన్ లో భాగంగా పోషణ పక్షం -2025 ఏప్రిల్ 8 నుండి 22 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని ఆ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి సీఎండి ఎన్ బలరాం నాయక్‌ని సన్మానించిన భీమ్ సేన ప్రెస్ క్లబ్ సభ్యులు

**తొలిసమయం, మణుగూరు ఏప్రిల్ 07 :**



మణుగూరు ఏరియా సింగరేణి కాలరీస్ సోమవారం నిర్వహించిన అభినందన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం నాయక్ ఐఆర్ఎస్, ఓసి టు నూతన సైట్ ఆఫీస్ దగ్గర జరిగిన సభను ఉద్దేశించి మాట్లాడుతూ 2024 -25 సంవత్సర నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యం 127 లక్షల టన్నులు సాధించిన మణుగూరు ఏరియా కార్మికులకు కార్మిక సంఘాలకు, ట్రేడ్ యూనియన్ నాయకులకు, సూపర్వైజర్లకు అధికారులకు శుభాభినందనలు తెలియజేశారు. ఇదే విధంగా అంకితభావంతో పనిచేసి మణుగూరు ఏరియా ఉత్పత్తి, ఉత్పత్తి కథలో ముందంజు ఉండాలని సూచించారు. అనంతరం కార్మికులతో కలిసి క్యాంటీన్లో టిఫిన్ చేసిన అనంతరం నూతనంగా చేపట్టిన పనులకు శంకుస్థాపన చేశాడు. ఈ సందర్భంగా మణుగూరు భీమ్ సేన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సీఎండీ బలరాం నాయక్ ఐఆర్ఎస్ ని ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## పేదోడి ఇంట్లో సన్నబియ్యం భోజనం

**సింఎం రేవంత్ ఉదారతకు నిదర్శనం**

**సన్నబియ్యంపై బిఆర్ఎస్, బిజెపి స్పందించలేదు**

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**కరీంనగర్,ఏప్రిల్ 7:** తెలంగాణలో ఆదివారం అపురూప దృశ్యాన్ని ప్రజలు చూశారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. సారపాకలో అత్యంత నిరుపేద ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యంతో భోజనం చేశారని.. ముఖ్యమంత్రిగా ఉండి అత్యంత సామాన్యుడిగా ఆ కుటుంబంతో కలిసి పోయి భోజనం చేసిన తీరును తెలంగాణ ప్రజలు ఎప్పటికి గుర్తు పెట్టుకుంటారని అన్నారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యంత చారిత్రాత్మక ఘటనగా ఆయన అభి వర్ణించారు. పేదోడి కంచంలో సన్న బియ్యం బువ్వ ఉండాలన్న గొప్ప ఆశయంతో ముఖ్యమంత్రి ఈ స్కీం తీసుకుని వచ్చారని, తెలంగాణ లోని రేషన్ కార్డు దారులంతా సంతోషంతో రేషన్ షాపుల ముందు క్యూ కట్టి బియ్యం తీసుకుంటున్నారని తెలిపారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మీడియా వేదికగా మాట్లాడారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు రెండు అపురూప దృశ్యాలు చూశారని వ్యాఖ్యానించారు. మార్పు అంటే ఇది.. ప్రజా పాలన, పేదల పాలన అంటే ఇది.. అని చెబుతూనే, పదేళ్లలో ప్రగతి భవన్ అనే గడీలో వెండి పళ్లెంలో పంచభక్ష్య పరమాన్నం తిన్నారే తప్ప పేదల బువ్వ గురించి ఆలోచించలేదని అన్నారు. పేదలతో కూర్చుని తినడానికి కూడా ఏ నాడు ఇష్టపడలేదని, ఇదే రేవంత్ రెడ్డికి, కేసీఆర్‌కు ఉన్న తేడా ఇదే.. అంటూ పేర్కొన్నారు. సన్న బియ్యం ఇవ్వాలన్న ఆలోచన కూడా కేసీఆర్ పదేళ్లలో చేయలేదని, ప్రభుత్వం ఏం చేసినా రాద్ధాంతం చేసే కేటీఆర్, హరీష్ రావు సన్న బియ్యం పైన కిక్కురుమనడం లేదని అన్నారు. సన్న బియ్యం పథకం పైన బీఆర్ఎస్ నేతలు స్పందించాలని.. ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించాలని ఆయన అన్నారు. అలాగే సన్న బియ్యం పైన బీఆర్ఎస్ మీడియాలో దుష్ప్రచారం మొదలు పెట్టారని, పేదోడి అన్నంలో మట్టి పోయాలని చూస్తే పాతర వేస్తాం జాగ్రత్త అంటూ హెచ్చరికలు చేసారు. పేద ప్రజల బతుకులను అవమానిస్తున్నారని, సన్న బియ్యం పైన కుట్రలు చేస్తున్నారని.. అభినందించక పోయినా పర్వాలేదు.. అవమానిస్తే మాత్రం తాట తీస్తామంటూ గట్టిగానే హెచ్చరించారు. సన్న బియ్యం పైన బీజేపీ నాయకులు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని, మోడి సొంత రాష్ట్రం గుజరాత్ లో సన్న బియ్యం ఇస్తున్నారా..? బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా సన్న బియ్యం ఇస్తున్నారా..? అంటూ ప్రశ్నించారు. విద్యా వ్యవస్థలో మైలురాయిలా నిలిచేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని, 12 యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి ప్రభుత్వం గైడ్ లైన్స్ విడుదల చేయడాన్ని ఆహ్వానిస్తున్నట్లు- ఆయన పేర్కొన్నారు. యూనివర్సిటీ పునర్నిర్మాణానికి మరో అడుగు వేసినట్లు- అయిందని, యూనివర్సిటీ-లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బాసటగా నిలబడాలని ఆయన అన్నారు. పేదోడి విద్యకు కేసీఆర్ యముడిలా నిలిచాడని, గత ప్రభుత్వం యూనివర్సిటీ జీతాలకు చేతులు చాపేలా చేసిందిని ఆయన హాట్ కామెంట్స్ చేసారు. భద్రాచలంలో సీతారాముల కళ్యాణం కన్నుల పండువగా అత్యంత వైభవంగా జరిగిందని.. రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి దంపతులు స్వామి వారికి పట్టు- వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారని తెలిపారు. కేసీఆర్ తన మనవడు హిమాన్షుతో పట్టు- వస్త్రాలు పంపించి భద్రాచలం రాములవారిని అవమానించారని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ చర్యలతో రామ భక్తులు ఎంతో మనోవేదనకు గురయ్యారని, కేసీఆర్ కు తెలంగాణ ప్రజలంటే లెక్క లేదు.. చివరకు దేవుళ్ల విషయంలో కూడా ఆయన తీరు అలాగే ఉందని అన్నారు.

## ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్

**మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మె**

**టీజీఎస్ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు**

**హైదరాబాద్,ఏప్రిల్ 7:** ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్ మోగనుంది. ఈ మేరకు కార్మిక సంఘాల జెఏసి నోటీసులు ఇచ్చింది. ఆర్టీసీ ఉద్యోగులకు నేటి వరకు జీతాలు పడలేదని ఆ సంస్థ జేఏసీ స్పష్టం చేసింది. మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టిసి జేఏసీ పేర్కొంది. మే 7వ తేదీ మొదటి డ్యూటీ నుంచి సమ్మెకు వెళతామని తెలిపింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను వెంటనే నెరవేర్చాలి డిమాండ్ చేసింది. అంతకు ముందు ఆర్టీసీ యాజమాన్యానికి టీజీఎస్ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు అందజేశారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌లో సంస్థ ఎండీ వీసీ సజ్జనార్‌తో పాటు లేబర్ కమిషనర్‌ను కలిసి ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ నోటీ-సులు అందజేశారు. ఆర్టీసీ జేఏసీ కార్మిక సంఘాల నేతల చర్చలు విఫలం కావడం వల్లే మే 7వ తేదీ నుంచి సమ్మెకు పిలుపునిచ్చామని వారు వివరించారు.

# పెండింగ్‌లో ఉన్న డిఎలు వెంటనే విడుదల చేయాలి

### డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి

**తొలిసమయం, కొత్తగూడ ఏప్రిల్ 07**



పెండింగ్లో ఉన్నా ఐదు డి ఏ లు, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ ,పెండింగ్ బిల్లులు మంజూరు చేసి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి .లింగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశం నలంద డిగ్రీ కాలేజీలో నెల్లుట్ల. భాస్కర్ గారి అధ్యక్షతన జరిగినది . ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి మాట్లాడుతూ మొదటి పి ఆర్ సి గడువు జులై 2023లో ముగిసినను నేటికీ పిఆర్సి నివేదికను తెప్పించుకొని వేతనాలను సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి ఖాళీగా ఉన్న ఎంఈఓ, డైట్ లెక్చరర్స్ ప్రమోషన్లను ఇవ్వాలని కోరారు. ప్రతి వేసవిలో ఉపాధ్యాయుల ప్రమోషన్లు,బదిలీలు చేపట్టాలని అందుకు బదిలీ కోడ్ రూపొందించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు మరియు ఇతర ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేయాలని,పాఠశాలలు ప్రారంభానికి ముందే విద్యార్థులందరికీ సరిపడ పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్, యూనిఫార్మ్స్ అందజేసి ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్ అందరికీ నగదురహిత వైద్యం అందించడానికి చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షులుగా నెల్లుట్ల భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా టి .దేవేందర్ రాజు జిల్లా ఉపాధ్యక్షులుగా ఈసాల.లక్ష్మయ్య,ఎం సునీత ,పి తిరుమలేష్ కార్యదర్శులుగా ఎం మాధవ్, జి శ్రీనివాస్, ఎం భీముడు, ఎంరాజు మరియు రాష్ట్ర కౌన్సిలర్లు గా బి శ్రీనివాస్, కే .నిర్మల ,కే కృష్ణమూర్తి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎన్ ఉపేందర్ రెడ్డి సభ్యులు ఎ విజయ్ కుమార్, రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# లయన్స్ క్లబ్ భూమి పూజలో పాల్గొన్న ఎంపీ కడియం కావ్య

### లయన్స్ క్లబ్ అభివృద్ధికి ఎంపీ నిధుల నుండి 5 లక్షల కేటాయిస్తా

**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 7**



లయన్స్ క్లబ్ వారి సేవలు నిస్వార్థమైనవి పెద్ద వంగర మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ, శంకుస్థాపన చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య సమాజ సేవ, నాయకత్వం, సంక్షేమ కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ అంకితమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. పెద్దవంగర మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న లయన్స్ క్లబ్ కమ్యూనిటీ భవన భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరైన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య లయన్స్ క్లబ్ భవన నిర్మాణానికి భూమి పూజా చేసి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... సామాజిక సేవే లయన్స్ క్లబ్ లక్ష్యం అన్నారు. లయన్స్ క్లబ్ వారి సేవలు నిస్వార్థమైనవని పేర్కొన్నారు. 1996 నుండి లయన్ క్లబ్ పైన తనకు అవగహన ఉందని ఎంపీ తెలిపారు. లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలకు విస్తృత చేయాలనే సదుద్దేశంతో పెద్ద వంగరలో భూమి పూజ చేసుకోవడం హర్షినియమన్నారు. లయన్స్ క్లబ్ కొరకు వరంగల్ లేదా తొర్రూర్ కి వెళ్ళడం సాధ్యం కాని వారికి ఇప్పుడు పెద్ద వంగరలోనే లైయన్స్ క్లబ్ అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు లయన్స్ క్లబ్ ఎల్లవేళలా కృషి చేస్తుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సూచించారు. ఉచిత కంటి పరీక్షలతో పాటు ప్రయాణ ఖర్చులు అందించడం హర్షనీయం అన్నారు. ప్రస్తుత కాలంలో విద్య, వైద్యం ఎంతో ఖర్చుతో కూడుకున్నదని ఎంపీ పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా తన వంతు సహకారం అందిస్తానని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు. తన ఎంపీ నిధుల నుండి లైన్స్ క్లబ్ అభివృద్ధికి 5 లక్షల రూపాయలు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని భవిష్యత్‌లో మరింతగా సేవలు విస్తృతం చేయాలని ఎంపీ అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వెంకట్ రెడ్డి, పూర్వపు జిల్లా గవర్నర్ లు రాజేందర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, జోన్ చైర్మన్ శ్రీదేవి, లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఎదునూరి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి రేణుక, మాజీ కార్పొరేటర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ అంటే తెలంగాణకు ద్రోహం చేయడానికి

# పుట్టినటువంటి పార్టీ

### మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి





**ఎల్కతుర్తి / ఏప్రిల్ 07**

సోమవారం నాడు శాసనమండలి ప్రతిపక్ష నేత మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి ఈ నెల 27న ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రజతోత్సవ మహాసభ ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్యేలు వొడితెల సతీశ్ కుమార్, నన్నపనేని నరేందర్ తో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మధుసూదనాచారి మాట్లాడుతూ గడిచిన 25 ఏండ్లల్లో తెలంగాణ ఆత్మగౌరవం, ప్రయోజనాల విషయంలో రాజీలేని పోరాటం చేసిన ఏకైక పార్టీ బీఆర్ఎస్, మన అధినేత కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే తెలంగాణకు ద్రోహం చేయడానికి పుట్టినటువంటి పార్టీ అన్నారు. తెలంగాణ విషయంలో మాత్రం గతంలో కొనసాగలేదని, 1958లో తెలంగాణను ఆంధ్రాతో కలిపే సమయంలో మా నీళ్లు, నిధులు, ఆత్మగౌరవం.కోల్పోతామని చెప్పినా వినలేదన్నారు. మన హక్కుల కోసం పోరాడే సమయంలో ఎన్నో ఆత్మహత్యలు, అవమానాలు పడినా, మన వనరులు దోపిడికి గురవుతున్నా కూడా కాంగ్రెస్ పార్టీ చలించలేదని ఆరోపించారు. తెలంగాణ ప్రజల బతుకులు చూసి, వనరుల దోపిడిలు చూసి చలించిన కేసీఆర్ 2001 టీఆర్ఎస్ ను స్థాపించి, పోరాటాల తర్వాత తెలంగాణ సాధించుకున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వస్తే నీళ్లు, నిధులు, కరంటు రాదని, పాలన చేతకాదని అవహేళన చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. అటువంటి సమయంలో పాలన పగ్గాలు చేపట్టిన కేసీఆర్ రెండేళ్లలోనే దేశం మొత్తం మనవైపు చూసేలా చేసిన ఘనత కేసీఆర్ దని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా కేసీఆర్ పాలన చేస్తే, ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా, అబద్ధాలు, మోసాలతో పాలన చేస్తున్న పార్టీ కాంగ్రెస్ అని మండిపడ్డారు. కాంగ్రెస్ నేడు సంక్షేమాన్ని సంక్షోభంగా, అభివృద్ధిని అరాచకంగా చేసిందన్నారు. ఇటీవల శాసనమండలిలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను రాష్ట్రంలో 90లక్షల పేద మహిళలకు రూ. 2500 చొప్పున ఇవ్వలేదని, నేడు ప్రతి మహిళకు రూ.40వేలు ఈ ప్రభుత్వం బాకీ ఉన్నదని ప్రశ్నించినట్లు గుర్తు చేశారు. వందేళ్ల పరిపాలన అనుభవం ఉన్న పార్టీ మాదని చెప్పి నేడు తెల్లారి లేస్తే. చేతులు చాస్తుందని విమర్శించారు.

పదండ్లే బీఆర్ఎస్ పాలనలో రూ.4.17లక్షల కోట్ల అప్పు చేస్తే, కాంగ్రెస్ కేవలం 16 మాసాల కాలంలో కోటి ఆరోపించారు. కేసీఆర్ చేసిన ప్రతి అప్పు సంపద సృష్టించడానికి ఖర్చు చేశారని, కరంటు సమస్య పరిష్కారం, తాగునీరు, కాళేశ్వరం ప్రా జిల్లాల ఏర్పాటు, యాదాద్రి, సెక్రెటరియేట్, రోడ్లు నిర్మించారని ఇలా చెప్పుకుంటే పోతే వందలాది అభివృద్ధి పనులు చేశారన్నారు. కానీ పంపకాలకేనని మండిపడ్డారు. నేడు తెలంగాణలో ఎక్కడా చూసినా గ్యారంటీల అమలేదని ప్రజలు గగ్గోలు పెడుతున్నారన్నారు. హెచ్సీయూ లాంటి పాలన వైఫల్యాలు కనపడుతున్నా యన్నారు. కేసీఆర్ ఏదైనా పథకం మొదలుపెడితే మదోమధనం చేసి ఆమలు అధపాతాళంలోకి నెట్టబడుతుందని, నాటి ఉద్యమ వాడి వేడిని మళ్ళీ చూపించి ఆ సెగను పాలకవర్గానికి తాకేలా చూడాలన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101